

# ఎల్లో సింగం
YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 284 | పేజీలు 9 | వేల 4/- | బుధవారం 1 అక్టోబర్ 2025


# భారత్‌లో అత్యుత్తమ రాష్ట్రం ఏపీ




- పెట్టుబడులకు తగినన్ని అవకాశాలు ఏపీ
- విశాఖలో పారిశ్రామిక సదస్సుకు సీఎం ఆహ్వానం
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పెట్టుబడులకు ఆకర్షణ
- స్వర్ణాంధ్ర 2047 దిశగా వేగంగా అడుగులు
- పారిశ్రామిక వేత్తలకు విశాఖలో భాగస్వామ్య సదస్సు ఆహ్వానం
- సులభతర వ్యాపార అనుమతులతో వేగవంతమైన అభివృద్ధి
- పునరుద్పాదక విద్యుత్: గ్రీన్ ఎనర్జీ మార్గం
- తీర ప్రాంతం: పోర్టులు, లాజిస్టిక్స్‌కు కీలక కేంద్రం
- గ్లోబల్ టెక్ హబ్‌గా ఏపీ ఎదగాలి
- పారదర్శక పాలనతో పెట్టుబడుల వాతావరణం
- యువత శక్తి రాష్ట్ర అభివృద్ధికి ఇంధనం
- సీఐఐ పార్టనర్షిప్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

*భారతదేశంలో పెట్టుబడుల కోసం అత్యంత అనుకూలమైన గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వేగంగా ఎదుగుతోంది. పారిశ్రామిక అభివృద్ధికి వీలైన లాజిస్టిక్స్, సులభతర అనుమతులు, పారదర్శక పాలన, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటి విధానాలతో పెట్టుబడిదారులకు విశ్వాసాన్ని కలిగిస్తూ, 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తోంది. విశాఖపట్నంలో నవంబర్ 14,15 తేదీల్లో జరిగే భాగస్వామ్య సదస్సు సందర్భంగా పారిశ్రామిక వేత్తలు, దేశ-విదేశీ ప్రతినిధులను ఆహ్వానించిన సీఎం చంద్రబాబు నాయుడు, రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.*

### సూపర్ సిక్స్ - సూపర్ హిట్‌ను

## ప్రజల్లోకి తీసుకెళ్లండి

**నాయకులు ఓనర్‌షిప్ తీసుకోవాలని పిలుపు**
**విద్యుత్ ఛార్జీల తగ్గింపును ప్రజలకు వివరించండి**
**జీఎస్టీ లాభాలు, పెన్షన్ నిధులపై అవగాహన పెంచండి**
**ప్రజల మద్దతే అభివృద్ధికి బలం: సీఎం స్పష్టం**
**మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు టెలీకాన్ఫరెన్స్‌లో**
**సీఎం చంద్రబాబు దిశనిర్ధేశం**

**ఢిల్లీ, సెప్టెంబర్ 30(ఎల్లో సింగం):**
ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ నేతలకు ఏపీ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. మంగళవారం సీఎం వారితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు."చేసిన పనులు చెబితేనే ప్రజల్లో ప్రభుత్వంపట్ల నమ్మకం పెరుగుతుంది. ప్రజలతో మమేకమే కాదు.. మంచి పేరు తెచ్చుకోవాలి. పార్టీకి ప్రజాప్రతినిధులు, నేతలే ప్రతినిధులు. వారి వ్యవహారశైలితో పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి. గత ప్రభుత్వం ట్రూ అప్ పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచింది. కూటమి ప్రభుత్వం ట్రూడౌన్ పేరుతో తగ్గించింది. పీక్ లోడ్‌లో కరెంట్ కొనుగోలు చేయకుండా.. స్వాపింగ్ విధానాన్ని అనుసరించాం. దీంతో తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి వచ్చింది. సోలార్, విండ్ సంప్రదాయేతర ఇంధన వనరుల ఉత్పత్తిపై దృష్టిపెట్టాం. సమర్ధ పాలనకు.. అసమర్ధ పాలనకు ఉన్న తేడాను ప్రజలకు వివరించాలి. జీఎస్టీ సంస్కరణలతో కలిగే లాభాలను ప్రజలకు తెలపాలి. ఏపీలోని కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ.33 వేల కోట్లకు పైగా నిధుల్ని పెన్షన్ల రూపంలో పంపిణీ చేస్తోంది. ఆటోడ్రైవర్ల సేవలో పథకం కింద ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15 వేలు ఇవ్వనున్నాం. సూపర్ సిక్స్-సూపర్ హిట్ దీన్ని ప్రజలకు చెప్పాలి. ఓనర్‌షిప్ తీసుకోవాలి. ప్రజలు మనవైపు ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. కూటమిగా ఉన్నాం.. అద్భుత విజయాన్ని కట్టబెట్టారు. అంతకుమించిన స్థాయిలో మళ్లీ విజయం దక్కేలా కూటమి పార్టీలు బలపడాలి" అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.



## ఏపీకి పూర్వోదయ నిధులు ఇవ్వండి: సీఎం వినతి

- వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం మద్దతు ఇవ్వాలి
- నిర్మలాసీతారామన్‌కు వినతిపత్రం సమర్పించిన సీఎం చంద్రబాబు
- రాయలసీమ, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్రణాళికలు
- ఆక్వా కల్చర్, కాఫీ, హార్టికల్చర్ అభివృద్ధికి నిధులపై దృష్టి
- పోలవరం పురోగతిపై జలశక్తి మంత్రికి వివరాలు

*ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి పూర్వోదయ పథకం కింద నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. ఢిల్లీ పర్యటనలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసిన సీఎం, రాష్ట్రానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామనీ, వాటి అమలుకు కేంద్రం తరపున సహాయం అవసరమని వినతిపత్రం అందజేశారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ, కోస్తాంధ్ర ప్రాంతాల్లో కాఫీ, హార్టికల్చర్, ఆక్వా కల్చర్ వంటి రంగాల అభివృద్ధికి పూర్వోదయ నిధులు కీలకమని సీఎం స్పష్టం చేశారు.*

## విమాన పరిశ్రమలో పెట్టుబడులకు ఏపీ సిద్ధం

**ఎయిర్‌బస్ బోర్డుతో కేంద్రమంత్రి రామ్మోహన్, మంత్రి లోకేష్ కీలక చర్చలు**

**ఢిల్లీ, సెప్టెంబర్ 30(ఎల్లో సింగం)**
ఎయిర్‌బస్ బోర్డు తొలిసారిగా భారత్‌కు వచ్చిన సందర్భంగా, ఢిల్లీలోని ఎయిర్‌బస్ హెడ్‌క్వార్టర్స్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. విమాన భాగాల తయారీ, MRO, ఏవియేషన్ ట్రైనింగ్ వంటి రంగాల్లో ఏపీకి పెట్టుబడుల అవకాశాలపై చర్చించారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ ఇన్వెస్టర్లకు ఆకర్షణీయ గమ్యస్థానంగా ఎదుగుతోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# భారత్‌లో అత్యుత్తమ రాష్ట్రం ఏపీ

- పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఏపీ
- విశాఖలో పారిశ్రామిక సదస్సుకు సీఎం ఆహ్వానం
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పెట్టుబడులకు ఆకర్షణ
- స్వర్ణాంధ్ర 2047 దిశగా వేగంగా అడుగులు
- పారిశ్రామిక వేత్తలకు విశాఖలో భాగస్వామ్య సదస్సు ఆహ్వానం
- సులభతర వ్యాపార అనుమతులతో వేగవంతమైన అభివృద్ధి
- పునరుద్పాదక విద్యుత్: గ్రీన్ ఎనర్జీ మార్గం
- తీర ప్రాంతం: పోర్టులు, లాజిస్టిక్స్‌కు కీలక కేంద్రం
- గ్లోబల్ టెక్ హబ్‌గా ఏపీ ఎదగాలి
- పారదర్శక పాలనతో పెట్టుబడుల వాతావరణం
- యువత శక్తి రాష్ట్ర అభివృద్ధికి ఇంధనం
- సీఐఐ పార్టనర్షిప్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు




**ఢిల్లీ సెప్టెంబర్ 30(ఎల్లో సింగం):** భారతదేశంలో పెట్టే పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ రాష్ట్రంగా ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్థానంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా పరిశ్రమలకు అనుమతులిస్తామని తెలిపారు. వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలను అందిపుచ్చుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. నవంబర్ 14, 15వ తేదీల్లో విశాఖలో నిర్వహించే భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని దేశ విదేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలను, వివిధ దేశాల రాయబారులను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. విశాఖలో నిర్వహించే 30వ భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామిక వేత్తలను, వివిధ దేశాల రాయబారులను సాదరంగా ఆహ్వానిస్తున్నాం. నవంబరు 14, 15వ తేదీల్లో సీఐఐ భాగస్వామ్య సదస్సు జరుగుతుంది. పరిశ్రమలకు అనువుగా ఉండేలా లాజిస్టిక్స్ ను అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారుల నిర్మాణం చేపడుతున్నాం. సంపద సృష్టికి పెట్టుబడులు రావాలి, సంపద సృష్టిస్తేనే పేదరికాన్ని నిర్మూలించగలం. ప్రధాని మోదీ వికసిత్ భారత్ 2047 రూపోందిస్తే.. మేం స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపకల్పన చేశాం. ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దటమే స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యం. దీని కోసం 10 సూత్రాలను ఆధారంగా చేసుకుని పని చేస్తున్నాం. లాజిస్టిక్స్, డీప్ టెక్నాలజీ, ప్రొడెక్టు పర్ఫెక్షన్ లాంటి కీలకమైన లక్ష్యాలను పెట్టుకున్నాం. సమీకృత అభివృద్ధి అనేది ఇప్పుడు ఓ నినాదం... పీ4 ద్వారా సమీకృత అభివృద్ధి సాధ్యం. స్పేస్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్స్, ఏరోస్పేస్ సిటీలను ఏపీలో ఏర్పాటు చేస్తున్నాం.” అని సీఎం చెప్పారు.

### స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మా విధానం

“2026 జనవరి నాటికి ఏపీ రాజధాని అమరావతిలో క్వాంటం కంప్యూటర్ పనిచేయటం ప్రారంభిస్తుంది. ఆ తదుపరి రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్ పరికరాలను కూడా ఉత్పత్తి చేసే దశకు చేరుకుంటాం. 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ పని చేస్తోంది. పనిచేసే యువత భారత్ కు ఉన్న అతిపెద్ద వనరు. ఇదే దేశాభివృద్ధికి కీలకం. పునరుద్పాదక విద్యుత్ రంగంలో 500 గిగావాట్లను దేశంలో ఉత్పత్తి చేయాలని నిర్దేశిస్తే...అందులో ఏపీలోనే 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం పెట్టుకున్నాం. ఏపీలో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అపారమైన అవకాశాలు ఉన్నాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పరిశ్రమలకు అనుమతులిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ సులభతర వాణిజ్య విధానం అమలు చేయటంలో అగ్రస్థానంలో ఉంది. పోటీ ప్రపంచంలో పెట్టుబడులు ఆకర్షిస్తూ ఉండాలి. సంస్కరణలు ఆలస్యంగా ప్రారంభించినా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్నాం. ప్రస్తుతం జీఎస్టీ 2.0 సంస్కరణల ద్వారా మరింత సులభంగా వాణిజ్యం జరుగుతుంది. కోవిడ్ సమయంలో ప్రపంచానికి వ్యాక్సిన్ అందించగలిగాం. యూపీఐ పేమెంట్ విధానాన్ని సింగపూర్, ఫ్రాన్స్ లాంటి దేశాలకూ పరిచయం చేశాం. ఏపీ సోలార్, పంప్డ్ ఎనర్జీ, పవన విద్యుత్, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేసేలా ప్రాజెక్టులు చేపట్టాం. ఈ ప్రాజెక్టుల ద్వారా దేశ పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా ఏపీని తయారు చేస్తాం. భారత కర్బన ఉద్గారాల రహిత ప్రయాణంలో కీలక భాగస్వామిగా ఏపీ ఉంటుంది.” అని ముఖ్యమంత్రి వివరించారు.

### తీర ప్రాంతం మాకున్న బలం

“తీర ప్రాంతంలో ప్రపంచ ప్రమాణాలతో పోర్టులు, పారిశ్రామిక, లాజిస్టిక్స్ కారిడార్ల నిర్మాణం చేస్తున్నాం. అడ్వాన్స్డ్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహిస్తాం, రైతులకు లబ్ది కలిగేలా బిగ్ టెక్ కంపెనీలకు ఏపీ కీలక స్థానంగా మారుతోంది. సెమీకండక్టర్లు, ఇతర ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులతో గ్లోబల్ టెక్ పవర్ హౌస్‌గా భారత్ మారుతుంది. సహజ పర్యాటక ప్రాంతాలు ఏపీకి ఉన్న అతిపెద్ద వనరు, విద్య, వైద్య రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయి. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. అమెరికా తర్వాత ఇదే రెండో అతిపెద్ద కేంద్రం అవుతుంది. ఏపీలో మాన్యుఫాక్చరింగ్ పరిశ్రమలు పెద్ద ఎత్తున తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఏపీని సందర్శించిన తర్వాతే ఆ తర్వాతే పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలకు పిలుపునిస్తున్నాను. పెట్టుబడులను ఆకర్షించటంలో మాకు ట్రాక్ రికార్డు ఉంది. ఐటీ రంగంతో హైదరాబాద్ ను అభివృద్ధి చేసి అత్యుత్తమ నివాస నగరంగా మార్చాం. ప్రస్తుతం అమరావతి నగరాన్ని గ్రీన్ సిటీగా నిర్మాణం చేస్తున్నాం. అమరావతి సమీపంలో ప్రస్తుతం రోజుకు 7 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. కృష్ణా- గోదావరి నదులను అనుసంధానించాం. ఈ ఏడాది ఈ రెండు నదుల నుంచి 5 వేల టీఎంసీల నీరు సముద్రంలో కలిసింది. ప్రపంచంలోని అత్యధిక తలసరి ఆదాయం కలిగిన వ్యక్తులు ఆంధ్రప్రదేశ్ నుంచే ఉన్నారు. సుస్థిరమైన ప్రభుత్వాలు.. సుస్థిరమైన విధానాలు దేశంలో, రాష్ట్రంలో ఉన్నాయి.” అని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజీత్ బెనర్జీ సహా వివిధ దేశాల రాయబారులు, పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు.

# ఏపీకి పూర్వోదయ నిధులు ఇవ్వండి: సీఎం వినతి

- వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం మద్దతు ఇవ్వాలి
- నిర్మలాసీతారామన్‌కు వినతిపత్రం సమర్పించిన సీఎం చంద్రబాబు
- రాయలసీమ, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్రణాళికలు
- ఆక్వా కల్చర్, కాఫీ, హార్టికల్చర్ అభివృద్ధికి నిధులపై దృష్టి
- పోలవరం పురోగతిపై జలశక్తి మంత్రికి వివరాలు





**ఢిల్లీ, సెప్టెంబరు 30(ఎల్లో సింగం):** ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి పూర్వోదయ పథకం కింద నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. ఢిల్లీ పర్యటనలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన సీఎం ఆమెకు ఈ అంశంపై వినతిపత్రం సమర్పించారు. దేశంలోని తూర్పు ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఏపీపై దృష్టి పెట్టాలని సీఎం విజ్ఞప్తి చేశారు. పూర్వోదయ పథకంలో భాగంగా బీహార్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేశారు. పూర్వోదయ నిధులతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటలు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించేలా ప్రణాళికలు రూపొందించినట్లు సీఎం తన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. ఈ రంగాల్లో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం పూర్వోదయ పథకంలో నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి వివరించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఎకనమిక్ డెవలప్మెంట్ కు పూర్వోదయ పథకం అమలు ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. వెనుక బడిని ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసేలా ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్‌ను కోరారు. అనంతరం కేంద్ర జలశక్తి శాఖామంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. పోలవరం పనుల పురోగతిని గురించి కేంద్రమంత్రికి సీఎం వివరించారు.

# హొళగుందలో స్మార్ట్ సంక్షేమం!"

-కూటమి నేతల ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
-ఇంటింటికీ సంక్షేమ పథకాల ప్రచారం
-జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఊరట
-సూపర్-6 హామీల అమలుతో ప్రజల్లో విశ్వాసం
-వైకుంఠం శివప్రసాద్ ఆదేశాలతో కూటమి నాయకుల చురుకైన పాత్ర





హొళగుంద, సెప్టెంబర్ 30(ఎల్లో సింగం): ఆలూరు నియోజకవర్గంలో అభివృద్ధికి కొత్త రూపం దాల్చిన కూటమి ప్రభుత్వం, హొళగుంద మండల కేంద్రంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించింది. టీడీపీ ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి నేతృత్వంలో, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ ఆదేశాలతో, తెలుగుయువత మాజీ రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి, మండల కన్వీనర్ టి.తిప్పయ్య, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిదానంద, జనసేన మండల కన్వీనర్ అశోక్ తదితర కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రారంభించారు.స్థానిక బీసీ కాలనీ, బుడుగజంగం ఏరియా, బుడబుక్కల కాలనీల్లో స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అర్హులైన పేదలకు ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డులు జారీ చేస్తోందని, ఇవి ద్వారా లబ్ధిదారులకు మెరుగైన సేవలు, పారదర్శక వ్యవస్థ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ప్రజల వద్దకి వెళ్లి సూపర్-6 హామీల్లో భాగంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వివరాలు తెలియజేశారు. అలాగే ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు ద్వారా నిత్యావసర సరుకులు, గృహోపకరణాలు, వాహనాలు వంటి అవసరమైన వస్తువులు ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు ద్వారా నిత్యావసర సరుకులు, గృహోపకరణాలు, వాహనాలు వంటి అవసరమైన వస్తువులు తక్కువ ధరలకు లభ్యమవుతున్నాయని, ఇది కూటమి ప్రభుత్వ ప్రజా పరిరక్షణ పాలన ఫలితమని వివరించారు.సచివాలయ సిబ్బంది సహకారంతో, రేషన్ డీలర్ లింగప్ప మరియు టిడిపి కార్యకర్తలు మల్లికార్జున, హుస్సేన్ పీరా, లక్ష్మన్న, వీరేంద్ర, హనుమంతు, కోనేరు భాస్కర్, మంగయ్య, సిద్దిక్ సాబ్ తదితరులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా అనేక సంస్కరణలతో ముందుకు వెళ్తోందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిబద్ధతతో అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వీరన్న గౌడ్, పంపాపతి, ఎర్రిస్వామి, డి.ఎస్. బాషా, దిడ్డి వెంకటేష్, అశోక్, మోయిన్, తిక్క స్వామి, జాకీర్, అబ్దుల్ రహిమాన్, సుబాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఎమ్మెల్సీ పని బురద చల్లడమే

- నెల్లూరు సంతపేట మార్కెట్లోని అగ్ని ప్రమాద బాధితులకు బియ్యం బస్తాలు, లక్ష రూపాయల నగదు అందజేసిన నారాయణ సైన్యం
- ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పై తీవ్ర విమర్శలు చేసిన నెల్లూరు నగర టిడిపి మహిళ అధ్యక్షురాలు కప్పిర రేవతి
- మంత్రి నారాయణ సార్ చేసే అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు
- ఇచ్చిన మాటకు కట్టుబడే వ్యక్తి మంత్రి నారాయణ





నెల్లూరు ఎల్లో సింగం): నెల్లూరు నగర అభివృద్ధి ప్రదాత రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ గారు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసిపి వారు విమర్శించడమే పనిగా పెట్టుకోవడం సిగ్గుచేటని తెలుగుదేశం పార్టీ నగర మహిళ అధ్యక్షురాలు కప్పిర రేవతి మండిపడ్డారు. నెల్లూరు నగరంలోని సంతపేట పాత దుస్తుల మార్కెట్ వద్ద అగ్ని ప్రమాద బాధితులకు ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర పాత దుస్తుల మార్కెట్ వద్ద అగ్ని ప్రమాద బాధితులకు ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాసులుతో పాటు నారాయణ సైన్యం ఆధ్వర్యంలో బియ్యం బస్తాలు, కొంత నగదును టిడిపి శ్రేణితో కలిసి ఆమె అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నెల్లూరు నగర మహిళ అధ్యక్షురాలు కప్పిర రేవతి మీడియాతో మాట్లాడుతూ దురదృష్టవశాత్తు పాత దుస్తుల షాపుల సముదాయంలోఅగ్నిప్రమాదంసంబంధించి పలువురికినష్టంవాటిల్లడంబాధాకంమన్నార ు. ఈవిషయం తెలుసుకున్న మంత్రి నారాయణ ఫోన్లో వివరాలు అడిగి వెంటనే టిడిపిశ్రేణులను పంపి బాధితులతో మాట్లాడారు. అలాగేబాధితులకు సహాయంగా మంత్రి నారాయణ తరుపున కొంత నగదు అందజేసేందుకు ప్రకటించారు. మంత్రి నారాయణ ప్రస్తుతం విదేశ పర్యటనలో ఉన్నారని, నెల్లూరుకు రాగానే బాధితులను మంత్రి నారాయణ పరామర్శించి చెప్పిన ప్రకారం ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. అయితే ఇటీవల ఈ షాపులను పరిశీలించిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఇష్టానుసారంగా మంత్రి నారాయణపై విమర్శించడం సరికాదంటూ మండిపడ్డారు. బాధితులను పరామర్శించేందుకు వచ్చిన ఎమ్మెల్సీ ఆ విషయం మరిచిపోయి మంత్రి నారాయణను విమర్శించడమే పనిగా పెట్టుకుని తిరుగుతున్నారంటూ ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు పద్ధతి మార్చుకోవాలంటూ ఆమె హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వైసిపి నేతల దాడిలో గాయపడ్డ బాధితులను పరామర్శించిన టిడిపి నాయకులు

- అధికారం పోయిన వైసిపి నాయకుల అరాచకాలు ఆగడం లేదు.
- ఆధిపత్యం కోసం అమాయకుల పై దౌర్జన్యానికి పాల్పడుతున్న వైసీపీ నాయకుల దుశ్చర్యలను ఖండిస్తున్నాం.
- పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ప్రజలను ఆదుకుంటున్నారు.
- బుచ్చిరెడ్డిపాలెం మండల టిడిపి నాయకులు

మినగల్లు ఎల్లో సింగం): మినగల్లు గ్రామంలో వైసిపి నాయకుడు ఓచర్ల రామ్ గోపాల్ అతని అనుచరుల దౌర్జన్యాలు ఇక సాగవున్నారు బుచ్చిరెడ్డిపాలెం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బెజవాడ జగదీష్ గారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారి ఆదేశాలతో బుచ్చిరెడ్డిపాలెం మండలం మినగల్లు గ్రామంలో వైసీపీ గుండాల దాడిలో గాయపడ్డ పట్టా శ్రీకాంత్, మస్తాన్, సుధీర్ మరియు త్రిలోక్ సాయి కుటుంబాలను టిడిపి మండల నాయకులు పరామర్శించారు. ఆధిపత్యం కోసం మినగలు గ్రామంలో వైసిపి నేతల చేస్తున్న అరాచకాలను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి ఆధిపత్యం కోసం మినగలు గ్రామంలో వైసిపి నేతల చేస్తున్న అరాచకాలను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి బాధితులకు అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బెజవాడ జగదీష్ గారు మాట్లాడుతూ గత ఐదేళ్లలో అక్రమాలు అరాచకాలు తప్ప అభివృద్ధి లేదన్నారు. 16 నెలల టిడిపి పాలనలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు కోవూరు నియోజకవర్గంలోని గ్రామాలలో రోడ్లు, డ్రైన్లు ఇలాంటి మౌలిక సదుపాయాలతో సమకూరుస్తున్నారన్నారు. టిడిపి పాలనలో పార్టీలకు అతీతంగా అనారోగ్య పీడితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న విషయాన్ని బెజవాడ జగదీష్ గారు గుర్తు చేశారు. సామాన్యులకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ కోవూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు సరికొత్త సాంప్రదాయానికి శ్రీకారం చుట్టారన్నారు. ఆధిపత్యం కోసం గ్రామాలలో వైసీపీ నేతలు సాగిస్తున్న అరాచకాలు మానుకోవాలని ఆయన ఆయన హితవు పలికారు. వాట్సాప్ స్టేటస్ లలో వైసిపికి సంబంధించిన ఫోటోలు పెట్టుకోలేదని



విద్యార్థులను సైతం వేధిస్తున్న వైసిపి నాయకుల తమ చర్యలు మానుకోవాలని కోరారు. అమాయకులపై దౌర్జన్యాలకు పాల్పడుతున్న వైసిపి నాయకుల పై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని బెజవాడ జగదీష్ గారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, కెవి శేషయ్య, టిడిపి మాజీ మండల అధ్యక్షులు బత్తల హరికృష్ణ మరియు ఎస్సీ సెల్ అధ్యక్షులు పీతల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి దంపతులు

**-బ్రహ్మోత్సవాల్లో భాగంగా సూర్యప్రభ వాహన సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**-బ్రహ్మోత్సవాల్లో స్వామి వారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నా**

**-రాష్ట్ర ప్రజలపై స్వామివారి ఆశీస్సులు ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్ష**

అనంతపురం ఎల్లో సింగం

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దంపతులు తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. మంగళవారం బ్రేక్ దర్శనంలో తన సతీమణి శ్రీలక్ష్మితోపాటు సన్నిహితలతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యే దగ్గుపాటికి వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరుగుతున్న వాహన సేవలో ఆయన పాల్గొన్నారు. సూర్యప్రభ వాహనంపై విహరిస్తున్న స్వామి వారిని దర్శించుకున్నారు. వాహన సేవ పూర్తయ్యే వరకు అక్కడే గడిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో కౌలియుగ దైవం శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పారు. ఉత్సవలా సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా టీటీడీ ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసిందన్నారు. రాష్ట్ర ప్రజలపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు.



# సౌదీలో చిక్కుకున్న నిజాంను వారం రోజుల్లో అనంతపురంకి తీసుకొస్తాం

**- అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హామీ**

**- ఆజాద్ నగర్ లోని నిజాం ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు పరామర్శ**

**- వీడియో కాల్ ద్వారా నిజాంకు ఎమ్మెల్యే దగ్గుపాటి, మంత్రి నారా లోకేష్ కార్యాలయం సిబ్బంది పరామర్శ**

**- నిజాం కుటుంబానికి సీఎంఆర్ఎఫ్, సొంత ఇల్లు ఇస్తామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**





అనంతపురం ఎల్లో సింగం

ఉపాధి కోసం సౌదీ దేశానికి వెళ్లి అక్కడ చిక్కుకున్న అనంతపురం కు చెందిన నిజాంను వారం రోజుల్లో స్వస్థలానికి చేరుస్తామని.. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని ఆజాద్ నగర్ కు చెందిన నిజాం రెండు నెలల క్రితం ఉపాధి కోసం సౌదీ దేశానికి వెళ్లారు. అక్కడ ఓ ఇంట్లో డ్రైవర్ గా చేరిన తర్వాత వేధింపులు మొదలయ్యాయి. ఓనర్లు నిత్యం దాడి చేస్తూ చిత్రహింసలకు గురి చేశారు. చివరకు అతన్ని బయటికి నెట్టివేయడంతో సౌదీ లో కనీసం తినేందుకు తిండి కూడా లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చివరకు ఒక వీడియో సందేశం ద్వారా తన ఆవేదనను వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అనంతపురం ఎమ్మెల్యే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి తనను రక్షించాలని వేడుకున్నారు. ఈ వీడియో వైరల్ గా మారడంతో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెంటనే స్పందించారు. నగరంలోని ఆజాద్ నగర్ లో ఉన్న నిజాం ఇంటికి టిడిపి నాయకులతో కలసి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నిజాం సతీమణి రేష్మ కు ధైర్యం చెప్పారు. వెంటనే తన స్నేహితుల ద్వారా సౌదీలోని జెడ్డాలో ఉన్న నిజాంను కలిసేలా చేశారు. అనంతరం వారి ద్వారా ఆంధ్రప్రదేశ్ తెలుగు అసోసియేషన్ వారికి నిజాంను అప్పజెప్పారు. జెడ్డా నుంచి సౌదీ రాజధాని రియాద్ కు నిజాంను తీసుకొచ్చారు. అక్కడ నుంచి అనంతపురం తీసుకొచ్చేందుకు అవసరమైన అన్ని అంశాలు అధికారులతో మాట్లాడారు. అయితే నిజాం ఎందుకు సౌదీకి వెళ్లారన్నా అంశాలను ఎమ్మెల్యే దగ్గుపాటి ఆరా తీశారు. గతంలో పదేళ్లపాటు సౌదీలో డ్రైవర్ గా పని చేసేవారని.. తిరిగి అనంతపురం వచ్చి ఇక్కడే ఉన్నారని తెలిపింది. ఇటీవల తమ కుమారుడికి కిడ్నీ ఆపరేషన్ చేయడం వలన 12 లక్షల రూపాయలు అప్పులు అయ్యాయన్నారు. వీటిని తీర్చేందుకు మళ్లీ రెండు నెలల క్రితం ఆయన సౌదీకి వెళ్లినట్లు వివరించారు. ఈ సంఘటనపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి వైద్య ఖర్చులకు అయిన సొమ్మును సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే సొంత ఇల్లు కూడా మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. నిజాం ఇబ్బందుల గురించి తెలిసిన వెంటనే మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో బిజీగా ఉన్నప్పటికీ తన కార్యాలయ సిబ్బందిని తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. ఇప్పటికే నారా లోకేష్ కార్యాలయ సిబ్బంది కూడా నిజాంతో మాట్లాడారని ఎమ్మెల్యే తెలిపారు. కచ్చితంగా అతన్ని వారం రోజుల్లోపు అనంతపురం తీసుకొస్తామని వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గౌస్ మొద్దిన్, రాయల్ మధు, సరిపుటి రమణ, సుధాకర్ యాదవ్, నారాయణస్వామి యాదవ్, బొమ్మినేని శివ, తాజుద్దీన్,జనబలం బాబా, ఫిరోజ్ అహ్మద్, చేపల హరి, ఇస్మాయిల్, పూల భాష, ఓంకార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో దసరా-దీపావళి పండుగ సందర్భంగా

### హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరావు చేతులమీదులుగా ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమం





నందిగామ ఎల్లో సింగం

నందిగామలోని ప్రభుత్వ హాస్పటల్ లో పారిశుద్ధ్య కార్మికులు సెక్యూరిటీ సిబ్బంది 32 మందికి ఒక్కొక్కరికి 10 కేజీలు చొప్పున సాంబ మసూరి బియ్యం ఉచిత పంపిణి కార్యాక్రమం నిర్వహించిన నవాబుపేట గ్రామ వాస్తవ్యులు స్వర్గీయ పోలిశెట్టి సుధాకర్ వారి స్మరించుకుంటూ సతీమణి పద్మావతి కుమారులు పోలిశెట్టి గ్రామ వాస్తవ్యులు స్వర్గీయ పోలిశెట్టి సుధాకర్ వారి స్మరించుకుంటూ సతీమణి పద్మావతి కుమారులు పోలిశెట్టి వెంకటరావు,పోలిశెట్టి ఉపేంద్ర, పోలిశెట్టి సురేష్ సహకారంతో పంపిణీ జరిగింది ఆర్యవైశ్య సంఘం నందిగామ ప్రముఖుడు పారేపల్లి సాయిబాబు ఆధ్వర్యంలో, జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హస్పటల్ కమిటీ చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు ప్రముఖులా చేతుల మీదుగా 32 మందికి ఎన్ఆర్ఐ కపిలవాయి గంగాధర్ పారేపల్లి సాయిబాబు కందుకూరి మహేష్ చవట గోపాల్ సముద్రాల రమేష్ అందచేసారు.



విజయనగరం ఎల్లో సింగం న్యూస్ ....

విజయనగరం మండలం దుప్పాడ గ్రామానికి చెందిన వైసిపి నాయకులు శ్రీ కరుముజ్జి వెంకటరమణ , శ్రీ బోర గణేష్ , శ్రీ పాండ్రంకి అప్పలనాయుడు శ్రీ నడుపూరు త్రినాధ్ తోపాటు 30 కుటుంబాల వారు ఈరోజు గౌరవ శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది.



విజయనగరం ఎల్లో సింగం న్యూస్


ఇటీవల DSC ద్వారా ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు పొందిన విజయనగరం నియోజకవర్గానికి చెందిన ఉపాధ్యాయులను ఈరోజు గౌరవ శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు క్యాంపు కార్యాలయం లో కలిసి, వారికి శుభాకాంక్షలు తెలియజేసారు.

# బడుగుల వంచనలో జగన్ మహాఘనుడు

## -గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థశారథి

**అమరావతి,ఎల్లో సింగం**

బడుగుల వంచనలో జగన్ మహాఘనుడు అని గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థశారథి అన్నారు. మంగళవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతి బీరకాయలో నెయ్యి ఎలా ఉంటుందో అన్నదే వైసీపీ వ్యవహార శైలిలా ఉందని కొలిచారు. “నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ” అని చెప్పుకునే వర్గాలపై జగన్ గారి చూపే ప్రేమ కూడా అదే రకంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. ఒక బీసీ నాయకుడు చంద్రయ్య గారి కుటుంబానికి న్యాయం చేయాల్సి ఉన్నా వైసీపీ అడ్డుకొని ఉండటాన్ని ఉదాహరించి, అది బీసీల పట్ల వారి ప్రేమ ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతుందని అన్నారు. జగన్ పాలనలో ప్రభుత్వంలోని అన్ని ముఖ్య పదవులన్నీ, చైర్మన్ పోస్టులు, ముఖ్య సలహాదారుల పదవులు ఏకపక్షంగా అగ్రవర్ణాలకు, వారి సొంత సామాజిక వర్గానికి మాత్రమే ఇచ్చారన్నారు. ప్రజలు ఈ విషయాలను మర్చిపోలేదని, చంద్రయ్య కుటుంబానికి ఒక మంచి పరిష్కారం రావాలనే సందర్భంలో ఎందుకు అడ్డుకుంటుందో వైసీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బలహీన వర్గాల ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి, వారి సామాజిక గౌరవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బలహీన వర్గాల ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి, వారి సామాజిక గౌరవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అనుకూలంగా తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలు పరిశీలించాలన్నారు. వైన్ షాప్స్, మద్యం దుకాణాల్లో గౌడ కులస్తులకు కోసం 10 శాతం రిజర్వేషన్లు కల్పించి కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. గౌడ సోదరుల ఆర్థిక స్థితిని బలోపేతానికి ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం బలహీన వర్గాల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఆర్థిక సహాయం పెంచడం, గౌరవ వేతనాల్ని పెంచడం, హ్యాండ్లూమ్‌కి విద్యుత్ యూనిట్లు మంజూరు చేయడం, నేతన్నలకు సంవత్సరానికి ఆర్థిక సహాయం వంటి అనేక సంక్షేమ చర్యలు చేపట్టిందని, ఇవినన్నీ బలహీన వర్గాల సంక్షేమానికి తీసుకొచ్చిన సూచనలేనని ఆయన స్పష్టం చేశారు. బలహీన వర్గాలకు ఉద్యోగాలపెంపు, డిఎస్సీ మాదిరిగా 16,500 మందిని నియమించడం, పోలీస్, హెల్త్ డిపార్ట్మెంట్లలో వేలాది ఉద్యోగాల కల్పన వంటివి చేపట్టామని గుర్తుచేశారు. చంద్రయ్య గారి కుటుంబానికి ఉద్యోగం ఇవ్వాలన్నప్పుడు ఎందుకు ఆపేస్తున్నారనే ప్రశ్నకు సమాధానం చెప్పి తీరాలని డిమాండ్ చేశారు. గతంలో తెలుగుదేశం పార్టీ లేదా



ప్రభుత్వ స్థాయిలో పలుమార్లు ఉద్యోగాలు, ఆర్థిక సహాయం సమకూర్చిన విషయాలను గుర్తు చేశారు. అదే తత్వాన్ని ఇక్కడ కూడా పాటించాలన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించడం వల్ల వేలాది మంది రాజ్యాంగబద్ధమైన పదవులకు దూరం అయ్యారని గుర్తు చేశారు. వైసీపీ పాలనలో జరిగిన దాడులు, బలహీన వర్గాలపై అవమానాల సంఘటనలు ప్రజలు చూడలేదా..? అన్ని గమనించారు కాబట్టే వైసీపీకి అంతకుముందు ఎన్నికల్లో 151 సీట్ల అత్యధిక మెజార్టీతో ప్రజలే 2024 ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే పరిమితం చేశారనే విషయాన్ని వైసీపీ నాయకులు గ్రహించాలి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం బలహీన వర్గాలను రక్షించేందుకు, శిక్ష విధించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేసారు.

---

# ఏజెన్సీలో ఆగని అక్రమ కట్టడాల పర్వం

**-ప్రజా ప్రతినిధుల చేతకానితనం, అధికారుల చేతివాటం అక్రమ కట్టడ దారులకు వరంగా మారింది.**

**-అక్రమ కట్టడా నిర్మాణాల యొక్క వీడియో, ఫోటోలు గౌరవ న్యాయస్థానాలకు నివేదించి అధికారులపై క్రిమినల్ కేసులకు పిటిషన్ వేస్తాం.**

**- కుంజా శ్రీను.**






**రంపచోడవరం సెప్టెంబర్ 30 ఎల్లో సింగం (ప్రతినిధి)**

:నియోజకవర్గం లోని ఏజెన్సీ ప్రాంతాల్లో నాన్ ట్రైబల్స్ అక్రమ కట్టడాలు పర్వం మూడు పువ్వుల ఆరు కాయలుగా వర్ధిల్లుతుందని, స్థానిక రెవెన్యూ పంచాయతీ అధికారుల నుండి జిల్లా కలెక్టర్ వరకు ఫిర్యాదులు చేసిన అక్రమ కట్టడాలపై చర్యలు మాత్రం శూన్యమని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ఆవేదన వ్యక్తపరిచారు. జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ బృందం అక్రమ కట్టడాలను పర్యవేక్షించి వీడియోస్ ఫొటోస్ తీసుకోవడం జరుగుతుందని. ఈ ప్రక్రియ ప్రస్తుతానికి 80% పూర్తయిందని. రాష్ట్రంలోనే అన్ని ఐటీడీఏ ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమ కట్టడాలు పూర్తిగా రాగానే వీడియోస్ ఫొటోస్ ఆధారంతోటి కోర్టుకు అందిస్తామని, అలాగే చట్టాలు అమలు చేయకుండా అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్న అధికారులపై క్రిమినల్ చర్యలకు పిటిషన్ వేస్తామని ఆయన తెలియజేశారు. అక్రమ కట్టడాలు ప్రక్రియ పూర్తిగా రాజకీయ అండదండలతోటి, అధికారుల చేతి వాటంతోటే కొనసాగుతుందని ఆయన విమర్శించారు. ఇప్పటికే అక్రమ కట్టడాలు తొలగించాలని గౌరవ న్యాయస్థానాలు ఉత్తర్వులు జారీ చేసి ఉన్న విషయం అందరికీ తెలిసిందే. దీని ఆధారంగానే అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ మొదట్లో హడావుడి చేసి అక్రమ కట్టడానికి పూర్తిగా తొలగించకుండా వదిలేయడం జరిగిందని ఆయన విమర్శించారు. చాలా చోట్ల సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు కోరగా కొంతమంది అక్రమ నిర్మాణదారులు స్వచ్ఛందంగా తొలగించారని రెవెన్యూ అధికారులు ఎండార్స్మెంట్ ఇచ్చి ఉన్నారని ఆ స్వచ్ఛందంగా తొలగించిన వారు మళ్లీ తిరిగి కట్టుకుంటున్నారని దీనికి ప్రజా ప్రతినిధులు అధికారులు నిర్లక్ష్యమే కారణమని ఆయన అన్నారు. కొన్ని ప్రాంతంలో అయితే మా దగ్గర ఎటువంటి అక్రమ కట్టడాలు లేవని రెవెన్యూ అధికారులు ఎండార్స్మెంట్ ఇవ్వటం విడ్డూరంగా ఉందని వీటన్నిటికీ గౌరవ న్యాయస్థానాల్లో సమాధానాలు చెప్పాల్సి ఉంటుందని ఆయన అన్నారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 చట్టం అమలులో ఉందని తెలిసికూడా ఎటపాక మండలం పురుషోత్తపట్నం దేవదాయ శాఖ భూముల గురించి అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే శ్రీమతి మిర్యాల శిరీష దేవి, ఏజెన్సీలో 1/70 చట్టం పటిష్టంగా అమలు చేయాలని, నాన్ ట్రైబల్స్ అక్రమ కట్టడాలు తొలగించాలని, వలసలు ఆపాలని ఎందుకు మాట్లాడటం లేదో తెలపాలని ఆయన ప్రశ్నించారు. నాన్ ట్రైబల్స్ పై ఉన్న ప్రేమ ఎమ్మెల్యే వారికి ఆదివాసులు మీద లేదా అని ఆయన ప్రశ్నించారు. ఆదివాసి రిజర్వేషన్ ఫలాలతో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు కూడా ఆదివాసి చట్టాలు పటిష్ట అమలు కోసం చట్టసభలో మాట్లాడకపోతే ఇంకా ఆదివాసులకు దిక్కు ఎవరని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తు, పబ్లిక్ గా ఏజెన్సీ చట్టాలను, భూ ఆక్రమిత నిషేధిత చట్టాలను ఉల్లంఘించి అక్రమ కట్టడాలు కడుతున్న నాన్ ట్రైబల్స్ కి %చీజ% లు చారి చేస్తూ విద్యుత్ సౌకర్యం, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న అధికారులపై ప్రభుత్వం క్రిమినల్ కేసులు వేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా రంపచోడవరం నియోజకవర్గం లోని రెవెన్యూ పంచాయతీ ఐటీడీఏ అధికారులు ఆదివాసి చట్టాల అమలు చేయడం విషయంలో ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యం వహిస్తున్నారని అక్రమ కట్టడాలని తక్షణమే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు, డివిజన్ కమిటీ సభ్యులు మోడీద నూకరాజు, చోడి ప్రదీప్ కుమార్ దొర, పీత ప్రసాద్, కంగాల అబ్బాయి దొర, చోడి ఏడుకొండల దొర తదితరులు పాల్గొన్నారు.

---

# శ్రీ దుర్గా దేవి అమ్మవారి ఆలయం లో దుర్గాష్టమి సందర్భంగా అన్నసమారాధన

**శృంగవరపుకోటఎల్లో సింగం**

1:00 గంటలకి శృంగవరపుకోట పట్టణ కేంద్రం లో గల శ్రీ దుర్గా దేవి అమ్మవారి ఆలయం లో శ్రీ దేవి నవరాత్రులు సందర్భంగా ఈరోజు దుర్గాష్టమి సందర్భంగా జరిగిన పూజ కార్యక్రమం లో పాల్గొన్న %మీాజ% శ్రీ ఇందుకూరి రఘు రాజు , సుధారాణి దంపతులు అనంతరం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదం వడ్డించిన MLC రఘురాజు ఈ కార్యక్రమంలో ఎంపీపీ సండి సోమేశ్వరరావు , మాజీ ఎంపీపీ ఒంటి అప్పారావు,మేజర్ పంచాయతి సర్పంచ్ గనివాడ సంతోషి కుమారి, పెదకండేపల్లి సర్పంచ్ యాళ్ల రమణ, వేములాపల్లి సర్పంచ్ సూర్యనారాయణ, రావెళ్లపాలెం సర్పంచ్ ,ఎంపీటీసీలు మజ్జి దేవి , వాకడ సింహాచలం, బొడ్డేటి ఆదిలక్ష్మి ,బోజంకి వెంకటలక్ష్మి, బోధల దేముడు , ధార గిరి , పార్వతి , వార్డ్ మెంబెర్ మామిడి కృష్ణవేణి అడారి సూరిబాబు మరియు నాయకులు బోజంకి గోవింద్, కారుకొండ వెంకటరావు , మోపాడ శ్రీను, మజ్జి గంగరాజు , వబ్బిన సతీష్ , అప్పలనాయుడు, అప్పలరాజు, రామకృష్ణ, రవి రాఘవరావు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు



# దశలవారీగా తీర ప్రాంతాల అభివృద్ధి

## -బందరుకోట, గిలకలదిండిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి కొల్లు రవీంద్ర

బందరుకోట/గిలకలదిండి, ఎల్లో సింగం

గిలకలదిండి, బందరుకోట వంటి తీర ప్రాంతాలను దశలవారీగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.మంగళవారం మంత్రి 21వ డివిజన్, బందరుకోటలో శ్రీ కోదండ రామస్వామి, హనుమాన్ టెంపుల్ సమీపంలో రూ.30 లక్షల విలువైన మూడు సీసీ రోడ్ల పనులు, అదేవిధంగా 20వ డివిజన్, గిలకలదిండిలో రూ.10 లక్షల వ్యయంతో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో బందరుకోటలో దాదాపు రూ.30 లక్షల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. శ్రీ కోదండ రామస్వామి, హనుమాన్ టెంపుల్ కు వెళ్లే దారికి సీసీ రోడ్లు నిర్మిస్తున్నామని, దీని ద్వారా వచ్చే భక్తులకు సౌకర్యంగా ఉండటంతో పాటు ఆ ప్రాంత అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. త్వరలో మచిలీపట్నం పోర్టు నిర్మాణం పూర్తి కానున్న నేపథ్యంలో నగరంలో డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన, రహదారుల విస్తరణకు కార్యాచరణ రూపొందించామన్నారు.ప్రజల దాహార్తిని తీర్చేందుకు గిలకలదిండిలో 2014-19 కాలంలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మించామని, అయితే సంబంధిత పనులు మొత్తం పూర్తయినప్పటికీ తర్వాత వచ్చిన ప్రభుత్వ నిర్లక్ష్యంతో వాటర్ ట్యాంక్ నిరుపయోగంగా ఉండిపోయిందన్నారు. గత నెలలో వాటర్ ట్యాంక్ కు దాదాపు రూ.20 లక్షలు వెచ్చించి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చి ప్రజలకు పుష్కలంగా నీటిని అందిస్తున్నామన్నారు. అయితే ట్యాంకుకు రక్షణ ఉండాలనే ఉద్దేశంతో దాదాపు రూ. పది లక్షల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, త్వరలో అది పూర్తి చేసి దానిని పరిరక్షించేందుకు నైట్ వాచ్మెన్ ను ఏర్పాటు చేసి నీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పుష్కలంగా నీటిని అందించే విధంగా చర్యలు .నీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పుష్కలంగా నీటిని అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇదే రీతిలో బందరు కోటలో కూడా మరో ట్యాంకును నిర్మించేందుకుకార్యచరణ రూపొందించి నట్లు మంత్రి తెలిపారు. తీర ప్రాంతంలోని గ్రామాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో దశలవారీగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని మంత్రి



తెలిపారు. కార్యక్రమాలలో మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), ఏపీ ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ మెంబర్ లంకె నారాయణ ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ, బందరుకోట, గిలకలదిండి ఇన్చార్జిలు బచ్చు అనీల్, రమేష్, పార్టీ టౌన్ ప్రెసిడెంట్ లోగిసెట్టి వెంకట స్వామి, మాజీ కౌన్సిలర్ బత్తిన దాసు, గుమ్మడి విద్యాసాగర్, తలారి సోమశేఖర్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి దర్శనం

## అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

నందిగామ ఎల్లో సింగం



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అమ్మవారి దర్శనం, అన్నప్రసాద వితరణనందిగామ పట్టణం 16వ వార్డు దుర్గా నగర్‌లో మంగళవారం నాడు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రత్యేకంగా హాజరై ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయానికి చేరుకున్న తంగిరాల సౌమ్య భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీర్వాదం పొందారు. అనంతరం భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వితరించడం ద్వారా సేవాభావాన్ని చాటుకున్నారు.దసరా శరన్నవరాత్రులు సాంప్రదాయాలు, సంస్కృతులను గుర్తు చేస్తూ మహిళా శక్తిని వెలుగులోనికి తెస్తాయని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, భక్తులు ఎమ్మెల్యే గారిని ఆత్మీయంగా పలకరించి, వారి పట్ల కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ దుర్గ మహాలక్ష్మి ని సన్మానించిన ఏపీ ప్రభుత్వం విప్



నందిగామ ఎల్లో సింగం

మైలవరం నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు గ్రామానికి చెందిన జేటిపిటి దుర్గ మహాలక్ష్మి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన సందర్భంగా ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వారిని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు అందుకున్నారు.ఈ సందర్భంలో తంగిరాల సౌమ్య దుర్గ మహాలక్ష్మిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. వడ్డెర సమాజ అభ్యున్నతి కోసం కార్పొరేషన్ మరింత చురుకుగా పనిచేయాలని, ప్రజల అవసరాలను తీర్చేలా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ద్వారా పేద మరియు వెనుకబడిన వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు.

## వరద పరిస్థితి సమీక్షించిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎం.డీ జమాల్ ఖాన్

రంపచోడవరం సెప్టెంబర్ 30 (ఎల్లో సింగం ప్రతినిధి):

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం లో భారీ వర్షాల కారణంగా చింతూరు ఏజెన్సీ లో మోటు కల్లేరు ప్రధాన జాతీయ రహదారి నీట మునగడంతో వరద పరిస్థితిని టీడీపీ బృందం పరిశీలించింది చింతూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎం.డి జమాల్ ఖాన్ ఏజెన్సీలో అధిక వర్షాలు వాగులు వంకలు పొంగడంతో శబరి గోదావరి ఉద్రిక్తంగా ప్రవహించి వరదలు రావడం అనేక రహదారులు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయని ఈ వరద పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని మంగళవారం రంపచోడవరం నియోజకవర్గం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి భాస్కర్లు సూచనల మేరకు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన చేపట్టామని వరద బాధితులను త్వరలోనే మా కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఎవరు అధైర్య పడద్దని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో చింతూరు తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఎండి జహంగీర్ పి సాల్మన్ రాజు ఎస్.కె మస్తాన్ జానీ తదితరులు పాల్గొన్నారు





## రాజమండ్రి - తిరుపతి కొత్త విమాన సర్వీసు ప్రారంభం

రాజమహేంద్రవరం, ఎల్లో సింగం




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజమండ్రి - తిరుపతి మధ్య అలయన్స్ ఎయిర్ కొత్త విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయి. ప్రారంభోత్సవం అక్టోబర్ 1, 2025 ఉదయం 9 గంటలకు రాజమండ్రి విమానాశ్రయంలో జరుగుతుంది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఇతర ప్రజా ప్రతినిధులు ముఖ్య అతిథిగా హాజరు కాబోతున్నారు. ఈ కొత్త సర్వీసుతో ప్రజలు సులభంగా, త్వరగా రాజమండ్రి -తిరుపతి మధ్య ప్రయాణించ గలుగుతారు.

# విద్యార్ధులను భావి భారత పౌరులుగా చేయటంలో టీచర్స్ పాత్ర కీలకం

- ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువగా చదివేది పేద పిల్లలే
- మెగా డీఎస్సీలో 50 శాతం ఉద్యోగాలు mdt&ఎస్ పబ్లికేషన్స్ సొంతం
- సింప్లీ సిటింగ్... మంత్లీ టేకింగ్ లా ఉపాధ్యాయులు ఉండకూడదు
- ఒక మంచి ఉపాధ్యాయుడు ఒక తరం భవితవ్యాన్ని మార్చగలడు
-సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్ధ సారధి




విజయవాడ, ఎల్లో సింగం

సమాజంలో ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. మంగళవారం నగరంలోని ఎస్ ఎస్ కన్వెన్షన్ హాలులో ఎస్ %d% ఎస్ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ-2025 సక్సెస్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విజయోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మంత్రి కొలుసు పార్థసారధి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో డీఎస్సీ అంటే అందని ద్రాక్ష పండులా ఉండేదని దానిని అందేలా చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో 16 వేల టీచర్ పోస్టులను సకాలంలో పారదర్శకంగా భర్తీ చేశారన్నారు. ఇందులో ఎక్కువగా ఎంపికైన వారు పేద కుటుంబాల నుంచి వచ్చిన వారై ఉంటారని నేను భావిస్తున్నానన్నారు. డీఎస్సీ లో ఉద్యోగం సాధించిన వారు ఎంతో బాధ్యతాయుతంగా ప్రభుత్వ స్కూల్స్ కు వచ్చే పేద విద్యార్థుల పిల్లలకు గుర్తుండే విధంగా విద్యా బుద్దులు నేర్పించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు.. స్కూల్లో పాఠాలు నేర్పించడం ఎంతో కష్ట సాధ్యమైన విషయం అని పాఠాలు చెప్పే వ్యక్తి కంటే విద్యార్థుల బ్రెయిన్స్ పది రెట్లు ఎక్కువుగా పనిచేస్తామని తెలిపారు. అలాంటి పిల్లలను సక్రమమైన దారిలో పెట్టి విద్యాబుద్దులు నేర్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. స్వర్ణాంధ్ర 2047 కు ప్రపంచంలో భారతదేశం నెంబర్ వన్ లాగా ఉండేలాగా విద్యార్థులను టీచర్ లు సన్నద్ధం చేయాలని పేర్కొన్నారు.ఒకప్పుడు టీచర్ లు అంటే ఒక విధమైన భయం, గౌరవం ఉండేదని నేడు టీచర్ లు అంటే పరిస్థితి ఎలా ఉందో మనందరం చూస్తూనే ఉన్నామన్నారు. ఉపాధ్యాయ వృత్తి పట్ల ఉన్న గౌరవం విద్యార్థుల్లో కొంత తగ్గిందని, ఇది సమాజానికి ఆరోగ్యకరం కాదన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని తెలిపారు. ఎప్పుడైతే ఉపాధ్యాయులు తమ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా, సేవగా భావించి అంకితభావంతో పనిచేస్తారో అప్పుడే విద్యార్థులు వారిని ఎంతో గౌరవిస్తారన్నారు. ఆలా కాకుండా సింప్లి సిటింగ్ అండ్ మంత్లీ టేకింగ్ లా ఉంటే వారికి సమాజంలో అంత గౌరవం ఉండదని తెలిపారు. నేడు ప్రభుత్వ పాఠశాలల్లో 95 శాతం పేదవర్గాల పిల్లలే చదువుకుంటున్నారని అన్నారు. ఆ పిల్లల భవిష్యత్తు వారి తల్లితండులను కూడా తెలియదని వారికి తెలిసిందల్లా మా పిల్లవాడు బాగా చదువుకుని పట్టణంలో మంచి ఉద్యోగం చేసుకోవాలని ఆశిస్తారన్నారు. ఒకప్పుడు తమ పిల్లలు ఇంజినీర్లు, డాక్టర్లు కావాలని తల్లిదండ్రులు కోరుకునేవారని, ఇప్పుడు ఐఏఎస్, ఐపిఎస్ కావాలని కోరుకుంటున్నారన్నారు. స్కూల్ దశలోనే విద్యార్థులకు మంచి పునాది వేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తుందని అందుకు నిదర్శనం మంత్రి నారా లోకేష్ విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు ఎన్నుకోవడమే అని తెలుసుకోవాలన్నారు. సూపర్ 6 లో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీ పై మొదటి సంతకం పెట్టారన్నారు. మెగా డీఎస్సీ పూర్తి కాకుండా ఋషులు యజ్ఞాలు చేస్తుంటే రాక్షసులు ఆ యజ్ఞాలను పాడుచేసే విధంగా డీఎస్సీ పూర్తి కాకుండా ఉండడానికి ఎన్నో కేసులు వేశారన్నారు. అయినా మంత్రి నారా లోకేష్ అనుకున్న విధంగా మెగా డీఎస్సీ ని పూర్తి చేయడం గొప్ప విషయం అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతీ పిల్లవాడు చదువుకోవాలని ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో 67 లక్షల మంది పిల్లలకు తల్లికి వందనం అందించారన్నారు. గతంలో ఇంటికి ఒకరికి ఇస్తే నేడు ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుకుంటుంటే అంత మంది పిల్లలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో చదువుకుంటున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నైపుణ్య శిక్షణ అందించడంతో పాటు 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు పెట్టుబడిదారులకు రాష్ట్రంలో అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. అమరావతి నగరాన్ని అమెరికాలో సిలికాన్ వ్యాలీ లాగా క్వాంటం వ్యాలీ లా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు బాధ్యత తీసుకుని విద్యార్థులకు పాఠాలు నేర్పించటంలో సఫలీకఈతం కావాలని కోరారు. మెగా డీఎస్సీలో 50 శాతం ఉద్యోగాలు సాధించడంలో ఎస్ %d% ఎస్ పబ్లికేషన్స్ కృషి అనితర సాధ్యం అన్నారు. లాభా పేక్ష లేకుండా ఈ సంస్థను నిర్వహించడం చాలా గొప్పవిషయం అని మంత్రి కొలుసు పార్థసారధి తెలియజేసారు.ఎస్ &ఎస్ పబ్లికేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ మాకం శేషావలి మాట్లాడుతూ రాష్ట్రంలో మెగా డీఎస్సీ లో 50 శాతం కంటే పైన ఉద్యోగాలు సాధించడం మా సంస్థ పురోభివృద్ధికి నిదర్శనం అన్నారు. అంతే కాకుండా మా సంస్థ నుంచి రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం మా సంస్థకు గర్వకారణం అని తెలిపారు. ఎన్నో రాష్ట్రస్థాయి ర్యాంకు లను స్వంతం చేసుకుని మా సంస్థ గౌరవాన్ని ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులు కాపాడారన్నారు. మెగా డీఎస్సీలో రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకు పొందిన శ్రీకాకుళం జిల్లా కు చెందిన శేషాద్రి నాయుడు, విత్తనాల వంశీ కృష్ణ లకు రూ. 50,000 చెక్ లను మంత్రి పార్థసారధి అందించారు. అదేవిధంగా ఎస్ %d% ఎస్ పబ్లికేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ మాకం శేషావలి కుటుంబాన్ని మంత్రి పార్థసారధి సత్కరించారు.కార్యక్రమంలో లో మాజీ శాసనమండలి సభ్యులు కె. లక్ష్మణ రావు, కే. శ్రీనివాస్, ఐపీఎస్, సైకాలజిస్ట్ నాగేశ్వరరావు, అంగలూరు డైట్ కాలేజ్ మాజీ ప్రిన్సిపాల్ ఎన్వీజీ ఆంజనేయులు, మెగా డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిని ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు సిద్ధమవుతున్న గాంధీ హిల్

-చురుగ్గా సాగుతున్న అభివృద్ధి పనులు
-కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశా, వీఎంసీ కమిషనర్ ధ్యాన్ చంద్‌లతో కలిసి పనులను పర్యవేక్షించిన ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ, ఎల్లో సింగం

విజయవాడకు మణిహారమైన గాంధీ హిల్ మరింత ఆకర్షణీయంగా రూపుదిద్దుకుంటోంది. అక్టోబర్ 2న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా కొండపై జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేశారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశా, వీఎంసీ కమిషనర్ ధ్యాన్ చంద్‌లతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ అక్కడి పనులను పర్యవేక్షించారు. పర్యాటకులకు సౌకర్యవంతంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దే దిశగా ఆధునిక సదుపాయాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. కొండపైకి వెళ్లే రోడ్ విస్తరణ, లిఫ్ట్ నిర్మాణం, రైల్వే ట్రాక్ అభివృద్ధి, పార్క్ సౌకర్యాలు వంటి పనుల పురోగతిని ఎంపీ సమీక్షించారు. సౌకర్యాలు పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని అధికారులకు ఆయన సూచించారు.గాంధీ స్మారక స్థూపం పరిసర ప్రాంతాలను శుభ్రంగా, అందంగా తీర్చిదిద్దే పనులు జరుగుతున్నాయని ఎంపీ వెల్లడించారు. హరిత వన కార్యక్రమాలు, లైటింగ్ ఏర్పాట్లతో గాంధీ హిల్‌కు కొత్త కళ రానుందని చెప్పారు. “ఇది కేవలం పర్యాటక స్థలం మాత్రమే కాదు, సాంస్కృతిక కార్యకలాపాలకు కూడా వేదిక కావాలి” అని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. అభివృద్ధి పనులను తక్షణం పూర్తి చేయాలని అధికారులకు సూచించిన ఎంపీ, ముఖ్యమంత్రి పర్యటనలో గాంధీ హిల్ ప్రత్యేక ఆకర్షణగా నిలవాలని ఆదేశించారు. “గాంధీ హిల్ అభివృద్ధి పనులు విజయవాడ గౌరవానికి ప్రతీకగా ఉండాలి. నగర ప్రజలందరికీ గర్వకారణంగా మారేలా తీర్చిదిద్దుతున్నట్లు ఎంపీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గాంధీ హిల్ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కేపీసీ గాంధీ, వైస్ చైర్మన్ జంద్యాల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరరావు మార్కెట్లో వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

- అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ కేశినేని శివనాథ్
- ఉత్సవ కమిటీ నిర్వాహకులతో కలిసి అన్నదానం ప్రారంభించిన ఎంపీ



విజయవాడ,ఎల్లో సింగం

విజయవాడ వన్ టౌన్ కాళేశ్వరరావు మార్కెట్లో శ్రీ సత్యనారాయణ స్వామి కూరగాయాల చిల్లర వర్తక సంఘం మరియు వర్తక సంఘాల ఐక్యత కమిటి ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు ఎంపీ కేశినేని శివనాథ్ మంగళవారం కనకదుర్గాదేవి అలంకరణలో కొలువైన అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఎంపీ కేశినేని శివనాథ్ కు మంగళవాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం గజమాలతో సత్కరించి, శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఉత్సవ కమిటీ నిర్వాహకులతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి మైలవరపు కృష్ణ, ఉపాధ్యక్షుడు ఆకుల రాజు, కోశాధికారి ఏ.గంగాధర్, పైడి కృష్ణ, ఎల్.అప్పారావు, ఎస్.తారక రామ్, మాత శివ, ఆకుల శ్రీను, అల్లం గణేష్, కోలా శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు -కలెక్టర్ కీర్తి చేకూరి

రాజమహేంద్రవరం, ఎల్లో సింగం

తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ శ్రీమతి కీర్తి చేకూరి మంగళ వారం ఒక ప్రకటనలో దసరా పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియ చేశారు. స్వచ్ఛత హి సేవా, స్వచ్ఛ ఆంధ్రా – స్వర్ణ ఆంధ్రా కార్యక్రమాల స్ఫూర్తితో, సంకల్ప దీక్షతో విజయ దశమి, మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా ప్రజలందరికీ , వారి కుటుంబ సభ్యులకు సుఖ సంతోషాలు, ఆరోగ్యం మరియు సమృద్ధి కలగాలని,అన్నింటా విజయాలు చేకూరాలని ఆరోగ్యం మరియుసమృద్ధికలగాలని,అన్నిం టా విజయాలు చేకూరాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆకాంక్ష వ్యక్తం చేశారు.



# వరాల జల్లు కురిసేనా?

## సీఎం చంద్రబాబు విజయనగరం జిల్లా పర్యటనపై సర్వత్రా ఆసక్తి

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి

సాధారణంగా జిల్లా పర్యటనకు ముఖ్య మంత్రి వస్తున్నారంటే ఆ జిల్లా ప్రజలకు సంబరమే. గతంలో జిల్లా పర్యటనలకు ముఖ్యమంత్రి వెళితే ఆయా జిల్లాలపై వరాల జల్లు కురిపించేవారు. అందువల్ల నే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనంటే నాయకులతో పాటు ప్రజ లు కూడా ఎదురుచూసేవారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తొలిసారి గా ముఖ్యమంత్రి చంద్రబాబు విజయ నగరం జిల్లా పర్యటనకు బుధవారం వస్తున్నారు. అందువల్లనే ఆయన పర్య టనపై సర్వత్రా ఆసక్తి నెలకొని ఉంది. విజయనగరం జిల్లాకు మిగిలిన జిల్లాల కు అభివృద్ధి విషయంలో చాలా తేడా ఉంది. రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లో జో రుగా పరిశ్రమలో ఏర్పాటవుతుంటే విచి త్రంగా విజయనగరం జిల్లాలోని పరిశ్ర మలు మూతపడుతున్నాయి. 1979 జూన్ 1వ తేదీన విజయనగరం జిల్లా ఏర్పడింది. ఈలోగా ఎన్ని ప్రభుత్వాలు మారినా పరిశ్రమల తలరాత మాత్రం మారలేదు. జిల్లాలో ఇండస్ట్రియల్ ఎస్టే ట్ లో ఉన్నప్పటికీ వాటిలో పరిశ్రమలు మాత్రం లేవు. దానివల్ల నిరుద్యోగ యువతకు ఉపాధి కూడా లేదు.దీనికి తోడు పెద్ద పరిశ్రమలు మూతపడిపో యాయి. వాటి స్థానంలో రియల్ ఎస్టేట్ వెంచర్లు వెలుస్తున్నాయి. ఈ సంగతి జిల్లాలోని మంత్రుల నుండి సర్పంచుల వరకు బహిరంగ రహస్యమే, విచిత్రమై న విషయం ఏమిటంటే దీనికి ముఖ్య కారణం కూటమి ప్రభుత్వం వచ్చిన త థ ర్వాత విశాఖలో ఐటీ రంగం పరుగు లు తీస్తుంది అన్న ప్రకటన మాత్రం త క్కువ లేదు. టిసిఎస్ ఇన్ఫోసిస్ కాగ్నిజెంట్ వంటి కంపెనీలు ఎక్కడికో వస్తు న్నాయని ప్రభుత్వం ప్రచారం చేస్తుంది. అయితే విజయనగరం జిల్లా నిరుద్యో గులే ఈ మూడు కంపెనీల్లో ఇతర ప్రాం తాలకు చెందిన వారే పనిచేస్తున్నారు. విశాఖలో ఏర్పడబోయే సాఫ్ట్ వేర్ కంపె నీలో ముందుగా వారికి అవకాశం కలిపి స్తే వారు స్థానికంగా ఉద్యోగాలు చేసుకో వడంతో పాటు కుటుంబాలకు వెన్నుద న్నుగా నిలుస్తామని యువకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు...

# డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రాజు

## - పాత సంతమార్కెట్ రూముల పరిశీలన





మడకశిర :ఎల్లో సింగం):

మడకశిర నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు పరిశీలించారు. పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ హిందూపూర్ రోడ్డుకు ఇరువైపులా జరుగుతున్న డ్రైనేజీ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పార్టీ నేతలతో కలిసి పరిశీలించారు. డ్రైనేజీల నిర్మాణం, నాణ్యత తదితర అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. హిందూపూర్ రోడ్డుకు ఇరువైపులా జరుగుతున్న డ్రైనేజీ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పార్టీ నేతలతో కలిసి పరిశీలించారు. డ్రైనేజీల నిర్మాణం, నాణ్యత తదితర అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాతసంత మార్కెట్ లో నిరుపయోగంగా ఉన్న రూములను, మున్సిపల్ స్థలాలను ఎమ్మెల్యే పరిశీలించారు. పాత కర్ణాటక బ్యాంకు వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను కూడా ఎమ్మెల్యే పరిశీలించి, అధికారులను ఆరాతీశారు. వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ సమస్యలను త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాజీవ్ గాంధీ సర్కిల్ లో సంతమార్కెట్ వద్ద డ్రైనేజీ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ విజేతలకు ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ఘన సన్మానం....

**- డీఎస్సీ కోచింగ్ సెంటర్ ఏర్పాటుపై ఎమ్మెల్యేకు విజేతలు కృతజ్ఞతలు**

**- కష్టపడి విద్యార్థుల భవిష్యత్తులను తీర్చిదిద్దాలని కోరిన ఎమ్మెల్యే**







మడకశిర :ఎల్లో సింగం):

కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీలో మడకశిర నియోజకవర్గం నుండి విజేతలుగా నిలిచిన 35మందిని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఘనంగా సన్మానించారు. మడకశిరలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డీఎస్సీ విజేతలను శాలువా కప్పి, పూలదండ వేసి ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ....

కూటమి ప్రభుత్వంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అత్యంత పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారికి అధికమొత్తంలో ఉపాధ్యాయ పోస్టులు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుగారు, మంత్రి నారా లోకేష్ గారికే దక్కింది. ఎంతో మంది అభ్యర్థులు టీచర్ కావాలనే కలను నిజం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది. గతంలో 14సార్లు డీఎస్సీ నిర్వహించిన ఘనత కూడా చంద్రబాబుగారిదే. విద్యారంగాన్ని నిలబెట్టడం చంద్రబాబుగారికే సాధ్యం అని మరోసారి రుజువైంది. మెగా డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నడుచుకోవాలి. భావితరాలను బంగారుబాటలో నడిపించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే. మెగా డీఎస్సీలో విజయం సాధించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు అని ఎం.ఎస్.రాజు అన్నారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిన సమయంలో డీఎస్సీ కోచింగ్ సెంటర్ ను ఉచితంగా నిర్వహించిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజుకు డీఎస్సీ విజేతలు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మైనర్ బాలుడిని మందలించిన మంత్రి అనిత....



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

దత్తరాజేరు మండలం దత్తి గ్రామంలో మంగళవారం సీఎం చంద్రబాబు పర్య టన ఏర్పాట్లను పరిశీలనకు వెళ్తున్న హోం మంత్రి వంగలపూడి అనిత చింత లవలస 5 వ బెటాలియన్ సమీపంలో వేగంగా స్కూటీ నడుపుతున్న ఇద్దరు మైనర్ బాలురను చూసి కాన్వాయ్ ఆ పి మందలించారు. మైనర్లకు వాహనా లు ఇవ్వడం వల్ల కలిగే ప్రమాదాల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, పిల్లల వివరాలు తెలుసుకొని తల్లిదం డ్రులకు సమాచారం అందించాలని పోలీసు సిబ్బందికి మంత్రి అనిత ఆదేశించారు..

# దుర్గాష్టమి సందర్భంగా అమ్మదుర్గామాతలని దర్శించుకున్న పి హనుమంతరావు చౌదరి



తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లా సాంస్కృతిక విభాగంఅధ్యక్షుడు ఆర్గనైజర్ సెక్రెటరీ లక్ష్మీ పద్మా చౌదరి,కర్నూల్ నగరంలో వెలసిన విజయదుర్గాష్టమి సందర్భంగా పూజలు నిర్వహించి దుర్గామాత ఆశీర్వాదాలు తీసు కొన్న హనుమంతరావు చౌదరి దంపతులు ప్రజలను మహిషాసురుడు హింసించి కష్టాలుసంభవించినప్పుడు మహిషాసురుని భారీ నుండి దుర్గామాత అవతారం ఎత్తి మహిషాసుని సంహరించిన దుర్గామాత ప్రజలను కాపాడిన ఆ తల్లి దుర్గాష్టమి విజయకేతనంగా ఆయుధాలకు పూజలు నిర్వహించి మన సంస్కృతి సాంప్రదాయాలను మన దేవతల విజయానికి గుర్తుగా భావితరాల వారికి విజయ దుర్గాష్టమి విశిష్టత తెలియజేస్తూఈ దుర్గాష్టమి రోజున అమ్మవారికి ఆయుధ పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్న హనుమంతరావు చౌదరి

# ఘనంగా చంద్రమ్మతల్లి ఉత్సవాలు



సీతంపేట సెప్టెంబర్30(ఎల్లోసింగం)

సీతంపేట మండలం పెదరామ పంచాయతీపరిధిలో ఉన్న చంద్రమ్మ తల్లి ఆలయం వద్ద దసరాఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పంచాయతీ పరిధిలో ఉన్న దేవనాపురం. కారెము.పెదరామ మొగదారా సంకిలి గూడ గ్రామాలకు చెందినమహిళలు పెద్ద ఎత్తున ఘటాలతో ఆలయ వద్దకు వెళ్లిప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంవద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్నినిర్వహించారు.ఆలయం వద్ద భక్తులకు ఎటువంటి అసౌకర్యంకలగకుండానిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు .

# సర్వాంగ సుందర నగరంగా మచిలీపట్నం

## మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం, ఎల్లో సింగం

మచిలీపట్నంను సర్వాంగ సుందర నగరంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మంగళవారం రాత్రి మంత్రి నగరంలోని 9వ డివిజన్ పరాసుపేట జంక్షన్ లో నూతనంగా నిర్మించిన వాటర్ ఫౌంటెన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మచిలీపట్నం కార్పొరేషన్ కు నూతన శోభ తీసుకొచ్చేందుకు 2014%-%19 కాలం నుంచే వివిధ కార్యక్రమాలు చేపట్టామని, నగరంలోని రహదారులకు డివైడర్లు, పచ్చదనం ఏర్పాటు చేశామని మంత్రి గుర్తు చేశారు. పరాసుపేట సెంటర్లో కూడా నాడు వాటర్ ఫౌంటెన్ ఏర్పాటు చేసినప్పటికీ, తర్వాత కాలంలో నిర్లక్ష్యానికి గురైందని, సరిగా పట్టించుకోకపోవడంతో అది మూలన పడిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటర్ ఫౌంటెన్ ను తిరిగి పూర్తిస్థాయిలో ఏర్పాటుకు రూ. 8 లక్షలు వెచ్చించి పూల పునాది, విద్యుత్ కాంతులతో సుందరంగా ఆహ్లాదకరంగా తీర్చిదిద్దామన్నారు. ఇదే రీతిలో నగరంలోని అన్ని జంక్షన్లలో ఏర్పాటు చేసే విధంగా కార్యాచరణ రూపొందించమన్నారు. అదేవిధంగా జిల్లా పరిషత్తు సెంటర్ వద్ద ఉన్న చెరువును అమృత్ పథకం నిధులతో వాటర్ ఫౌంటెన్ ఏర్పాటు చేసి సుందరంగా తీర్చిదిద్దుతామని, చెరువు చుట్టూత నడక మార్గం ఏర్పాటు చేస్తామన్నారు. అందుకు సంబంధించిన టెండర్లు దశ కూడా చివరికి చేరుకున్నట్లు మంత్ర తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ(డీసీఎంఎస్) ఛైర్మన్ బండి రామకృష్ణ, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, కూటమి నాయకులు కొనకళ్ళ జగన్నాధ రావు (బుల్లయ్య), పార్టీ టౌన్ ప్రెసిడెంట్ లోగిసెట్టి వెంకట స్వామి, తలారి సోమశేఖర్, కొట్టే వెంకట్రావు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ విజేతల సన్మాన కార్యక్రమం

## నందిగామ నియోజకవర్గంలో చారిత్రక ఘట్టం





నందిగామ ఎల్లో సింగం

రాష్ట్రవ్యాప్తంగా మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందిన అభ్యర్థులలో నందిగామ నియోజకవర్గం నుంచి 69 మంది విజేతలు ఎంపిక కావడం గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా నందిగామలోని పాత బస్టాండ్ సెంటర్ బాబు జగజీవన్ రావు భవనంలో 55 మంది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. రాష్ట్రంలోనే తొలిసారిగా నియోజకవర్గ స్థాయిలో ఈ తరహా కార్యక్రమం జరగడం విశేషం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య , అధికారులు మరియు కూటమి నేతలతో కలిసి ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించడం ద్వారా వారి సేవలకు కృతజ్ఞతలు తెలుపారు. విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్ , స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసించి, రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నప్పటికీ కేవలం 15 నెలల వ్యవధిలోనే మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం ద్వారా తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డీఎస్సీపై తొలి సంతకం చేసి,ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. 15 సంవత్సరాల పాలనలో 12 సార్లు డీఎస్సీ నిర్వహించి దాదాపు 2 లక్షల మందిని ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దిన చంద్రబాబు సేవలు ఆజన్మంతం గుర్తుంచుకోవాల్సినవే. ఈ మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన అభ్యర్థుల జీవితాల్లో కొత్త శకం ప్రారంభమైంది. ఇది వారి వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పడడమే కాక, రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. ఈ కార్యక్రమం పార్టీలకు అతీతంగా, ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబిస్తూ, నందిగామ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా నిలిపింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి,కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ (బాబు), ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు, కూటమి నేతలు, నాలుగు మండలాల విద్యాశాఖ అధికారులు, స్థానిక ప్రజానికం పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# భారీ తుఫాను ప్రభావం కారణంగా ఏజెన్సీ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నోక్వాల్





రంపచోడవరం సెప్టెంబర్ 30 (ఎల్లో సింగం ప్రతినిధి):

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాబోయే మూడు రోజులలో తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, అందువల్ల ఏజెన్సీ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుఫాను కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లే ప్రమాదం ఉన్నందున, ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్వలు లేదా వాగులు దాటకూడదని హెచ్చరించారు. భారీ వర్షాల దృష్ట్యా రెవెన్యూ యంత్రాంగాన్ని ముందుగానే అప్రమత్తం చేశామని, అదేవిధంగా కంట్రోల్ రూములు కూడా ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

# వీనుల విందుగా చతుర్వేద పారాయణ సభ



ఇంద్రకీలాద్రి, ఎల్లో సింగం

విజయవాడ ఇంద్రకీలాద్రి ప్రత్యేక కుంకుమార్చన మంటపంలో బ్రహ్మశ్రీ చింతపల్లి ఆంజనేయ ఘనపాటి అధ్యక్షతన జరిగిన ఈ పండిత సన్మాన సభకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 450 మంది వేద పండితులు, వేద విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దుర్గగుడి ఈవో శీన నాయక్ మాట్లాడుతూ%ొ% గత 50 సంవత్సరాలుగా దసరా మహోత్సవాలలో చతుర్వేద పారాయణ సభ జరుగుతోందని చెప్పారు. ఆరు వేల రూపాయలు చొప్పున 120 మంది ఘనపాటి లకు, అయిదు వేల రూపాయల చొప్పున 302 మంది క్రమపాటిలకు, నాలుగువేల రూపాయల చొప్పున 28 మంది ఆహితజ్ఞులకు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న దుర్గగుడి చైర్మన్ గా నియమితులైన బొర్రా రాధాకృష్ణ సంస్కృతి పరిరక్షణలో వేద పండితుల పాత్ర కీలకమన్నారు. కార్యక్రమంలో కాణిపాకం దేవస్థానం కార్య నిర్వహణ అధికారి పి. కిషోర్ కూడా పాల్గొన్నారు. 450 మంది పండితులు ఒకే గొంతుకతో చేసిన ఋగ్వేద, యజుర్వేద,సామవేద పఠన ఆకట్టుకుంది.

# చెంగాళమ్మ కు సారే సమర్పించిన శాసన సభ్యురాలు విజయశ్రీ



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట ఎల్లో సింగం

శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానము నందు శరన్నవరాత్రులు సందర్భముగా 9వ రోజు శ్రీ అమ్మవారికిశ్రీదుర్గదేవిఅలంకారము నిర్వహించుట జరిగినది. శ్రీఅమ్మవారికి సూళ్లూరుపేట నియోజక వర్గం శాసన సభ్యులు, శ్రీమతి నెలవల విజయశ్రీ రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రములు సారెను సమర్పించినారు. ఉభయ కర్తలుగా నెల్లూరు గంగిశెట్టి సాయి కుమార్ నిర్వహించారు. సాయినగర్, పరమేశ్వరి నగర్, మహాదేవయ్య నగర్, ఝాన్సీ నగర్, ఇందిరానగర్, సంజీవయ్య నగర్, ఇందిరా నగర్ వారు శ్రీ అమ్మవారికి సారెను సమర్పించుట జరిగినది. మరియు సాంస్కృతిక కార్యక్రములు కళాంజలి సంస్థ నెల్లూరు వారిచే సినీభక్తి సంగీత విభావరి చెన్నై వారిచే శాస్త్రీయ సంగీతనృత్య ప్రదర్శన నిర్వహించుట జరిగినది.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in